కలెక్టరేట్‌కు.. బాంబు బెదిరింపు

- తప్పుడు సమాచారమని తేల్చిన పోలీసులు
- భయాందోళనకు గురైన సిబ్బంది



విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు మెసేజ్ రావడంతో అధికారులు, సిబ్బంది ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కలెక్టరేట్ భవనంలో బాంబులు పెట్టాం, కొద్ది సేపట్లో

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 18 అక్టోబరు 2025 8 పేజీలు

- గుజ్జు ఫ్యాక్టరీలపై ఝుళిపించు
- మంచి చేయడానికే ప్రజలు మద్దతిచ్చారు కర్షకులపై ప్రతాపం చూపించడానికి కాదు ఎమ్మెల్యే హుదా..
- ఆదుకోమని అడిగితే అపహాస్యం చేస్తావా..?
- ధరలపై ప్రశ్నిస్తే బెదిరింపు ధోరణేలా..?
- పూతలపట్టు ఎమ్మెల్యేపై రైతు సంఘ ప్రతినిధులు ధ్వజం
- తీరు మార్చుకోవాలంటూ హితవు

అన్నదాతపై అరుపులేలా?

విశాలాంధ్ర- పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం కలికిరి మురళీ మోహన్ జాగీరు కాదని, మామిడి రైతులు అత్యధికంగా వున్నచోట సమావేశాలు ఏర్పాటు చేసుకునే హక్కు రైతు సంఘాలకు వుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రామానాయుడు. రైతు సంఘం నాయకులు పి.హేమలత, టి.జనార్ధన్, పేర్కొన్నారు. మురళీ మోహన్ దళిత కోసం ఏనాడూ ఉద్యమించిన దాఖలాలు లేవని, కమ్యూనిస్టులు మాత్రమే దళితులపై జరిగేదాడులను, అన్యాయాలను ఎదిరించి పోరాడిన చరిత్ర వుందన్న విషయాన్ని గుర్తించాలని తెలిపారు. చంద్రగిరి, చిత్తూరులో మామిడి రైతుల సభ పెట్టుకోండంటూ ఆయన పురమాయించడమంటే అక్కడ ప్రాతినిథ్యం వహించే శాసన సభ్యులకి తాను వ్యతిరేకా అని ప్రశ్నించారు. మామిడి రైతులకు రూ.8 +రూ.4 మొత్తం రూ.12 చెల్లించాల్సివుండగా రూ.4 ప్రభుత్వ సబ్సిడీ మాత్రం ఆక్రందన సభకు ముందు రోజు విడుదల చేయడమంటే అది రైతు సంఘం విజయం తప్ప మురళీ మోహన్ బిక్షకాదన్నారు. దీన్ని ఆయన తన ఘనతగా పాలాభిషేకం చేయడం కాదు... ఇంకనూ సింహభాగం అదే నియోజకవర్గంలో 20 వేల మంది రైతులకు రూ.8 చొప్పున రూ.146 కోట్లు సత్వరం విడుదల చేయకుంటే ఎంఎస్‌ఏ కుర్చీని రైతులే లాగేయడం తథ్యమని పేర్కొన్నారు. ఏపి రైతు సంఘం తరఫున 2018లోనే బంగారుపాళ్యంలో మామిడి రైతులు రాస్తారోకో నిర్వహించడం, మొగిలిలో శ్రీని ఫుడ్స్ వద్ద ధర్నాలు నిర్వహించిన ఫలితంగానే వాటి ప్రభుత్వం రూ.2.50 సబ్సిడీ చెల్లించిన చరిత్ర తెలియకపోవడం మురళీ మోహన్ అజ్ఞానమన్నారు. బంగారుపాళ్యంలో నాలుగు నెలలుగా మామిడి రైతులకు బిల్లులు రాని నేపథ్యంలో తమ గోడు, ఇబ్బందులు చర్చించుకుని ప్రభుత్వానికి నివేదించేందుకే ఆక్రందన సభ పెట్టుకుంటే సదరు శాసన సభ్యుడు అపహాస్యం చేయడం, చులకనగా మాట్లాడటం, అడుగడుగునా సభ జరగనీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడంతో రైతు వ్యతిరేకిగా ముద్రపడటం ఖాయమన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో మామిడి రైతులకు రూ.146 కోట్లు

2లో

శెట్టిపల్లి లేఅవుట్ అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్షా

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్:

శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కల్లెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులు, ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో, త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా యంత్రాంగం సిద్ధం అవుతున్నదని, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్ మరియు పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబంధిత అధికారుల సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని తుడా, రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు,అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, ఎస్.ఈ కృష్ణా రెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, ఏఈసిఓఎం సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి లడ్డు ప్రసాదం..

ధరలు పెంచే ఆలోచన లేదు

- శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తం
- టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయడం సరికాదని టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రతిష్టను, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి చౌకబారు వార్తలను ప్రచారం చేయడం తగదన్నారు. ఇలాంటి వార్తలు పూర్తి అబద్ధమైనవని, ఆధారాలు లేని వార్తలని ఆయన ఖండించారు. ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టిటిడి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు.

బాంబు బెదిరింపు

(మొదటి పేజీ తరువాయి) పేలిపోతాయి అని ఒక అజ్ఞాత వ్యక్తి ద్వారా సమాచారం అందటంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. సమాచారం అందుకున్న వెంటనే బాంబు నిర్వీర్య దళం, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తిరుచానూరు సీఐ బి. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణం అంతటా ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించకపోవడంతో అది తప్పుడు సమాచారం అని నిర్ధారించారు. ఈ సంఘటనతో కొంతసేపు కలెక్టరేట్ ప్రాంగణంలో హడావుడి పరిస్థితి నెలకొంది. అనంతరం పరిస్థితి సద్దుమణిగింది. మెసేజ్ చేసిన వ్యక్తి వివరాలు కనుగొనేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ తరహా తప్పుడు సమాచారం ఇచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ హెచ్చరించారు.

అన్నదాతపై అరుపులేలా?

(మొదటి పేజీ తరువాయి) ఫ్యాక్టరీలు, ర్యాంపుల నుండి అకౌంట్లో జమ చేయకుంటే వారే నీ కుర్చీ లాగేయడం ఖాయమని తెలిపారు. ఎంఎల్ఏని ఆక్రందన సభకు ఆహ్వానిస్తే ముఖంచాటేయడమంటే భయపడటమనేనని, అంతటితో ఆగకుండా సభను జరగనీయకుండా అడ్డుకోవడం. అధికారులతో, ప్రైవేటు వ్యక్తులతో భయపెట్టి కుయుక్తులు పన్నడం అతని రాజకీయ విజ్ఞత లేక పిరికితనమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని శాసించే గుజ్జు యజమానుల మెడలు వంచడానికి ఐక్య ఉద్యమాలు, అఖిలపక్ష ఉద్యమాలు తప్ప మరోమార్గం లేదనే విషయం గతంలో జర్నలిస్టుగా పనిచేసిన మీకు తెలియకపోవడం అవివేకం. 40 ఫ్యాక్టరీలను నియంత్రించలేక 40 వేల మంది రైతులకు అన్యాయం చేయడం మీకు తగునా. అందువల్లే ఆందోళనబాట పట్టాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుసుకోలేకున్నావా? జులై 22వ తేదీ జెడ్పీ హాల్లో జరిగిన మామిడి రైతుల సమావేశంలో మీరు మాట్లాడుతూ రూ.8 ఇవ్వని ఫ్యాక్టరీల భరతంపడతామని బీరాలు పలికినమాట మరచిపోయారా? అని ప్రశ్నించారు. వామపక్ష పార్టీ సిపిఐలో 44 సంవత్సరాలుగా వివిధ ప్రజాసంఘాల్లో పనిచేస్తూ, ఇప్పుడు మామిడి రైతు సంఘం అధ్యక్షునిగా కొనసాగుతున్న టి. జనార్ధన్ని పూతలపట్టు ఎంఎల్ఏ అవాకులు చెవాకులు మాట్లాడటం, వ్యక్తిగత విమర్శలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యం, ప్రతిపక్ష పార్టీ ముసుగులో వచ్చారంటూ జనార్ధన్పై ఆరోపణలు చేయడం మీలోని అసహనాన్ని తెలియజేస్తోంది. మామిడి రైతులకు సమాధానం చెప్పలేక ఎదురుదాడికి పూనుకోవడం బాధాకరం.ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు నీవు చేయలేని పనిని రైతు సంఘం చేస్తున్నందుకు ఆ సంఘం నేతలపై అవాకులు చెవాకులు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా వుంటాయి. నీ బెదిరింపులతో మామిడి రైతుల ఉద్యమాన్ని అడ్డుకోలేవు. ప్రజా ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించిన వారంతా కాలగర్భంలో కలిసిపోయారు, మామిడి రైతుల ఉద్యమాన్ని అడ్డుకుంటే మీకూ అదేగతి పడుతుందని హెచ్చరిస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.370 కోట్ల బకాయిలను తక్షణం ఇప్పించకపోతే భవిష్యత్తులో జరగబోయే ఉద్య మాలకు మీరే బాధ్యత వహించాల్సివుంటుందని స్పష్టం చేస్తున్నాం.

ఓటర్ల జాబితా సవరణపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ల జాబితా సవరణ పై ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి ఈ ఆర్ ఓ వెంకట శివ పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర - గంగవరం: మండలంలో మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ. ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమము జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) వెంకటేశ్వరి ఆదేశాల మేరకు జడ్.పి. హెచ్ హై స్కూల్ నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ గీత , సునీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఈఓలు వేణుగో పాల్, శ్రీనివాసులు, వెలుగు ఏపిఎం మీరాబాయ్ హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ లు , ఏపిఎం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబరు 11న అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఆనవాయితీగా నిర్వహించబడుతోందని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు.అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్ వెల్ట్ 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్ గా మార్చిందన్నారు.అందువల్ల ఎలానార్ రూజ్ వెల్ట్ పుట్టినరోజు అయిన అక్టోబర్ 11ను అంతర్జాతీయ బాలిక దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి గుర్తించినదని బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు వివక్షత పై అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని వివరించారు. బాలికలు యువతలు అన్ని రంగాలలో సాధికారత, విద్య, ఆరోగ్యం , రక్షణ,సమాన అవకాశాలు తదితర విషయాలను గురించి వివరించారు. ప్రతి బాలిక ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి పొందే వరకు విద్యను అభ్యసించాలన్నారు, సామాజిక పరిస్థితులపై కూడా అవగాహన కలిగి ఉండాలని అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదువుకోవాలని, ప్రతి ఒక్కరూ పట్టుదలగా ఉన్నత శిఖరాలను అధిగమించాలన్నారు. తాత్కాలిక ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని తెలియజేశారు. బాలికలు చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని తమతో పాటు ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులను ఆదర్శంగా తీసుకోవాలని,కిశోర బాలికలలో బాల్యవివాహాలను అరికట్టాలని, ప్రతి బాలిక ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తుకి పునాదిని నిర్మించుకోవాలని.. అలాగే ఎలాంటి సమస్యలు ఉన్న దగ్గరలో ఉన్న అధికారులకి తెలియజేయాలని సూచించారు. హై స్కూల్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ బాలికలు విద్యతోపాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అప్పుడే సాధికారత సాధ్యమని తెలియజేశారు.. అనంతరం మండలంలో ఉన్న అన్ని హై స్కూల్స్ నందు వివిధ రకాల పోటీలలో గెలుపొందిన 57 మంది బాల బాలికలకు బహుమతులు అందజేయడం జరిగింద న్నారు.. ఈ కార్యక్రమానికి బిపిసి. పవిత్ర, ఎమ్మెస్ కే లు,అంగ న్వాడీ టీచర్స్ , ఉపాధ్యాయులు , స్థానికులు హాజరయ్యారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-కోట: కోటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని శు క్రవారం ఎమ్.పి.డి.ఓ. దిలీప్ కుమార్ నాయక్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ లోని పారిశుధ్యాన్ని,టాయిలెట్స్, గదులుశుభ్రతను పరిశీలించారు.నీటి సరఫరా సక్రమంగా ఉందా లేదా అని వార్డెన్ ఉషను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రతి ఫ్రైడే ను డ్రైడగ వంట పాత్రలు ఎండకు ఆర పెట్టాలని,వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థులకు ఆనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ కు సూచించారు.అనంతరం విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు.విద్యార్థులు ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

ముక్కంటికి పట్టు వస్త్రాల సమర్పణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వ రస్వామికి శుక్రవారం అపోలో ఆస్పత్రి అధినేత డాక్టర్ ప్రతాప్ రెడ్డి, ఆయన సతీమణి సుచరిత కలసి దీపావళి పర్వదినం పురస్కరించుకుని రూ.40వేలు విలువ గల పట్టువస్త్రాలు పంపారు. శ్రీకాళహస్తికి చెందిన ధర్మకర్తల మండలి మాజీ సభ్యు రాలు డాక్టర్ ప్రమీలమ్మ ఈ పట్టు వస్త్రాలను ఆలయ ఈవో టి.బాపిరెడ్డికి అందజే శారు. దాతలకు వీరు కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్ర మంలోఈఈమురళీధర్‌రెడ్డి,ఏఈవో మోహన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ఎస్వీయే డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ హాకథాన్ -2025 పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాజానాయుడు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమరావతి క్వాంటమ్ వ్యాలీ పోటీలకు 160మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇందులో తమ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి బహుమతులు కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే రాణించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నరసింహవర్మ, కంప్యూటరు లెక్చరర్లు డాక్టర్ ఏ.రవిప్రసాద్, డాక్టర్ బోను సతీష్ కుమార్, జెకెసీ గిరిజ, విద్యార్థులు పాల్గొన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్‌పిఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLPROTRP000005010286 1. బి చంద్రకిరణ్ అలియాస్ బుడ్డన్నగారి చంద్రకిరణ్, 2. డి పవిత్ర	05-జూన్ 2025	04-జూన్-2025 నాటికి రూ.7,98,687.23/-	17-అక్టోబరు -2025
హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, రేణిగుంట ఎస్ఆర్ఓ, తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, తిరుచానూరు గ్రూప్ వసుంధర నగర్ ఎక్స్‌టెన్షన్, వార్డ్ నం.1, తేదీ : 28-02-2025 నాటి తుడా ఫైనల్ అప్రూవల్ నం. ఎల్‌పి.నం.26/బి1/2025, సర్వే నం.448, ప్లాట్ నం.ఇ-11, శ్రీ లక్ష్మీనారాయణ నిలయం నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నం.402, డోర్ నెం.18-190/9 నందు 1090 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశం (768.6 ఎస్ఎఫ్‌టి ప్లింత్ ఏరియా, 106 చదరపు అడుగుల కారిడార్ & 215.5 ఎస్ఎఫ్‌టి ఉమ్మడి ప్రదేశం సహా)తో "శ్రీ లక్ష్మీనారాయణ నిలయం"గా పేరుగలిగిన అపార్ట్‌మెంట్ నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నం.402 ఆర్‌సీసీ పైకప్పు నివాసిత భవనంతో పాటు 256 చదరపు గజాల మొత్తం విస్తీర్ణం నుండి 32 చదరపు గజాల విస్తీర్ణపు అవిభాజ్య భూమి వాటా కలిగిన ఆస్తి మొత్తంగా. హద్దులు: ఐటెమ్1: మొత్తంభూమి యొక్క హద్దులు: తూర్పు: 40 అడుల వెడల్పు రోడ్డు, పడమర: తుడా అప్రూవల్ ఎల్.పి.నం.24/బి1/2005 యొక్క ప్లాట్ నం.సి-5, దక్షిణం: ప్లాట్ నం.ఇ-10, ఉత్తరం: ప్లాట్ నం.ఇ-10. ఐటెమ్ నం.2: ఫ్లాట్ హద్దులు: తూర్పు: స్టెయిర్ కేస్, పడమర: ఓపెన్ టుస్కై, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.				
2.	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLPROTRP000005003733 & MHFLPROTRP000005004738 1. చింతలాపురం మునిరాజు 2. జె.శిరీష 3. చింతలాపురం హరి	05-జూన్ 2025	04-జూన్-2025 నాటికి రూ.8,50,605.29/- & రూ.5,94,185.51/-	17-అక్టోబరు -2025
హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: తిరుపతి జిల్లా, పుత్తూరు ఎస్ఆర్ఓ, పుత్తూరు మండలం, తడకు గ్రూప్, నం.28, కాసిం కుప్పం గ్రామం, సర్వే నం.347/3, డోర్ నం.3-11 వద్ద 587.125 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో గల ఆర్‌సిసి పైకప్పు భవనం తోపాటు 137.95 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: చంద్రశేఖర్ స్థలం, పడమర: సందు దారి, ఉత్తరం: వీధి, దక్షిణం: వరలక్ష్మి స్థలం.				

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 18 అక్టోబరు, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

సత్యవేడు డిప్యూటీ ఎంపిడివోగా టిపి షణ్ముగం బాధ్యతలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు డిప్యూటీ ఎంపీడీవోగా టిపి షణ్ముగం బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించడం జరిగింది. సత్యవేడు నియోజవర్గం నారాయణవనం గ్రేడ్ వన్ పంచాయతి సెక్రటరీగా పనిచేస్తున్న షణ్ముగం పదోన్నతిలో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ నేపథ్యంలో సత్యవేడు డిప్యూటీ ఎంపీడీవోగా షణ్ముగం బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన టిపి షణ్ముగం కు పలువురు పంచాయతీ సెక్రెటరీ సాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరిం చారు. ఇంతకాలం ఇంచార్జ్ ఈవో అండ్ ఆర్డిగా సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్ వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు ముని రవికుమార్, సైలేంద్ర కుమార్, ప్రకాష్, ఉషారాణి, కుముద, పద్మనా భరాజు, ఇందిర ,మణికంఠ, సుజాత, లవకుమార్, శ్రీకాంత్, జ్ఞానప్రవీణ్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల 496 వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని భీమ్ గాని పల్లి సర్కిల్లో ఉన్న శ్రీకృష్ణదేవరా యల విగ్రహం ఎదుట వర్ధంతి వేడుకలను రాయల్ పీపుల్స్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాయల్ నియోజవర్గ అధ్యక్షులు సిరి వేలు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన విగ్రహ మునకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మధుసూదన్ రాయల్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల వారి పాలనలో ఆనాడు ప్రజలంతా సుభిక్షంగా జీవించడం జరిగిందన్నారు. ఆయన పాలనలో మన రాష్ట్రంలో ఎన్నో చారిత్రాత్మక కట్టడాలు ఎన్నో దేవాలయాలను నిర్మించి స్వర్ణ యుగం పాలన అందించారన్నారు. అలాంటి మహనీయుడు వర్ధంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో నానబలమని రాఘవ రాయల్ జనార్ధన రాయల్ గోపి రాయల్ రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కైలాస ధామంలో పరిపాలన భవనంకు భూమి పూజ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి కైలసధామంలో వెయిటింగ్ హాల్ మరియు పరిపాలనా భవనానికి శుక్రవారం ధాతలు భూమి పూజ చేసారు. ముందుగా వెయిటింగ్ హాల్ భవనంకు విశ్రాంత ఉపాధ్యాయ దంపతులు పిచ్చి విశాలాక్షి జనార్ధన్ రెడ్డి భూమి పూజ చేసారు. పరిపాలన భవనం కు కళాశాల విశ్రాంత ప్రన్స్ పాల్ దంపతులు శ్రీదేవి నాగరాజ నాయుడు, విశ్రాంత హింది పండిట్ దంపతులు సుశీల వెంకటరెడ్డి భూమి పూజ చేసి తమ ఉదారతను చాటుకొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో చంద్రగిరి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కైలాస ధామం నిర్మాణానికి దాతలు ముందుకు వస్తుండటం సంతోషదాయకమని కమిటీ సభ్యులు అభినందించారు. ఏప్రిల్ లో కైలాస ధామంకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే పులివర్తి నాని. కైలాస ధామం నిర్మాణానికి దాతలు సుమారు 35 లక్షల రూపాయలు విరాళాలు ప్రకటించారు. దానిలో భాగంగా దాతలు విశ్రాంత ఉపాధ్యాయులు పిచ్చి విశాలాక్షి జనార్ధన్ రెడ్డి దంపతులు సుమారు 14 లక్షల రూపాయలను విరాళం ప్రకటించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ నాగరాజ నాయుడు శ్రీదేవి దంపతులు, రిటైర్డ్ హిందీ పండిట్ వెంకటరెడ్డి సుశీలమ్మ దంపతులు ఇద్దరు కలసి 21 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. విశ్రాంత ఉపాధ్యాయ అసోసియేషన్ తరపున సుమారు 3,60,261 రూపాయలను విరాళం ప్రకటించారు. ఈ కైలాస ధామం పనులు త్వరగా పూర్తిచేసుకొని ప్రజలకు అందుబాటలోకి రావాలని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైలాస ధామం కమిటీ వీరంగారి రమేష్ రెడ్డి, గౌస్ బాషా, దుబాసి రామ్మూర్తి, సక్కూరి ధనుంజయ రెడ్డి, మాజీ ఎంపిపి వేణుగోపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, శివ, సునిత, కన్నయ్య నాయుడు, ఈశ్వర్ రెడ్డి , నరేష్ కుమార్ నాయుడు, దాతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాకాణికి ఘన స్వాగతం

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి హాజరైయ్యారు. అనంతరం ఆయనను కలిసిన నేదురు మల్లి శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు.

కోటి సంతకాల సేకరణ కార్యక్రమం..

విజయవంతం చేయండి

విశాలాంధ్ర - వెంకటగిరి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపుమేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని విజయ వంతం చేయాలని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. వెంకటగిరి లోని నేదురుమల్లి నివాసం ఎన్ జే ఆర్ భవన్ లో కోటి సంతకాల సేకరణ పోస్టర్లను వారు పార్టీ నాయకులతో కలసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా వెంకట గిరి నియోజకవర్గం నుంచి 50 వేల 60 వేలమంది సంతకాల సేకరణ లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకురాలు కోడూరు కల్పలత, ఎస్ఈసి సభ్యులు డాక్టర్ బోలిగల మస్తాన్ యాదవ్, పాపకన్ను మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా చెత్త వేయరాదు

_ ఎంపీడీవో వెంకటరత్నమ్మ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- గ్రామాలలో విచ్చలవిడిగా చెత్త వేయకూడదని ఎంపీడీవో వెంకటరత్నమ్మ ప్రజలకు తెలిపారు మండలంలోని ఆర్ అనంతపురం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులను పరిశీలించారు అనంతరం గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఆమె ప్రజలతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు ప్రజలు చెత్తను బయట వేయకుండా ఇంటింటికి వచ్చే ఆటోల ద్వారానే వ్యర్థాలు తీసుకునే విధంగా హరితరాయబారులును కోరారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అనేది వ్యక్తిగత మరియు సామూహిక బాధ్యత, ఇది ఆరోగ్యకరమైన జీవితానికి మరియు పర్యావరణానికి చాలా ముఖ్యం. చెత్తను సరైన చోట పారవేయడం, ఇంటి పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవడం, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మడం లేదా చెత్త వేయడం వంటివి నివారించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచవచ్చునన్నారు కురుస్తున్న వర్షాలకు గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు, మురుగు కాలవలను ప్రతి దినము శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత పాటిస్తే గ్రామంలోని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఉపాధి పనులలో కూలీలు గిట్టుబాటు ధర పొందే విధంగా శ్రమించాలన్నారు. శ్రమకి తగిన ఫలితం అందుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ దేవరి, పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది. పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలిక దినోత్సవం - శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండలంలోని నరహరి పేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు శారీరకం గాను, మానసికంగాను ఆరోగ్యవంతంగా ఎదగాల్సిన అవసరంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల శ్రేయస్సు, విద్య, మరియు సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శిరీష, ఎంఈఓ హసన్ భాష, ఏపీఎం సుధారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్వాసులు, సిడిపిఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి దూసుకెళ్లిన గంగమ్మగుడి జెడ్పీ హైస్కూల్ బాలికలు

వాలీబాల్‌లో అద్భుత ప్రతిభా ప్రదర్శన

విశాలాంధ్ర - ఎస్.ఆర్.పురం: మండలంలో ని గంగమ్మగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు క్రీడా రంగంలో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాలలో చదువుతున్న సి. ప్రియ, డి. చాందిని, కె. కీర్తన, కె. కావ్య (తొమ్మిదవ తరగతి) విద్యార్థినులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాలికల వాలీబాల్ క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపిక య్యారు. గత వారం లో నగరి పిసిఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన డివిజన్ స్థాయి పోటీల్లో ఈ విద్యార్థినులు సమన్వయంతో, క్రమశిక్షణతో, పట్టుదలతో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించారు. ఈ విజయంతో పాఠశాల గర్వభరిత వాతావరణంలో మునిగిపోయింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .కళావతి మాట్లాడుతూ, “మన విద్యార్థినులు జిల్లాస్థాయికి ఎంపిక కావడం పాఠశాలకి గౌరవకరమైన విషయం. వారు రాష్ట్రస్థాయి కి కూడా ఎంపికై ప్రతిభ కనబరచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను” అన్నారు .ఈ విజయానికి క్రీడాపై ప్రత్యేక శిక్షణ ఇచ్చిన వ్యాయామ దర్శకుడు ఎం. లోక నాథం సేవలను ప్రత్యేకంగా ప్రశంసిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బాలాజీ, చంద్రశేఖర్, బాబు, పద్మశ్రీ, సరోజమ్మ, జానకీదేవి, సత్య, అరుణకు మారి, ప్రసన్నకుమారి, మహేష్ తదితరులు విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు, గ్రామస్థులు అందరూ విద్యార్థినుల ను అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభకనబరచాలనిశుభాకాంక్షలుతెలిపారు.

వ్యాసరచన పోటీల్లో డీ.ఎం.పురం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - కార్వేటినగరం : అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండల స్థాయిలో ఐ. సీ. డీ.ఎస్ వారు నిర్వహించిన వివిధ పోటీల్లో డీ.ఎం.పురం విద్యార్థులు ప్రతిభ చాటినట్లు హెచ్.ఎం నాథముని రెడ్డి తెలిపారు.బాలికా విద్య ఆవశ్యకత పై వ్యాసరచన, వక్తృత్వం,చిత్రలేఖన సీనియర్,జూనియర్ స్థాయిలో ఐ.సి.డీ.ఎస్ వారి ఆధ్వర్యం లో మండల కేంద్రంలోనీ బాలికల పాఠశాలలో గురువారం పోటీలు నిర్వహించారు.చదువుతో పాటు కో-కరీక్యులర్ అంశాలలో విద్యార్థులు రాణిం చాలని ఎం.ఈ.ఓ లు విజయ్ కుమార్,మనోజ్ కుమార్ లు పిలుపునిచ్చారు. మూడు అంశాల్లో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు పొందిన డీ.ఎం.పురం విద్యార్థులు 15మందినీ వారు ప్రత్యేకంగా అభినందించారు. వక్తృత్వంలో ప్రథమ బహుమతి పొందిన శ్రీదేవి,భువనేశ్వరి,షాలిని విద్యార్థులను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మరియు తల్లిదండ్రులు ఆశీర్వదించారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాములు, కలై వాణి,బొజ్జా రాము,రవి,రంజిత్ కుమార్,మాలతి మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలను జరుపుకున్నారు. మండల అభివృద్ధి అధికారి ఆనందబాబు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమా మండల ఎం ఈ ఓ సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలనుద్దేశించి బాలికల ప్రాముఖ్యత గురించి,వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, మండల అభివృద్ధి అధికారి, ఎంఈఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు వివరించడం జరిగినది. ఈకార్యక్రమంలో విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ కీలకమైన మైలురాయి

- విద్య యొక్క విలువ తెలుసుకో నీ జీవితాన్ని మార్చుకో..

విశాలాంధ్ర - పూతలపట్టు : అంతర్జాతీయ బాలికల దినోత్సవం పూతల పుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, అధ్యక్షతన జరిగినది.విద్యార్థి దశ ఒక కీలకమైన మైలురాయి అంటూవిద్య యొక్క విలువ తెలుసుకొని మీ జీవితాన్ని మీరే మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పూతలపట్టు విద్యాశాఖ అధికారి వాసుదేవన్ కొనియాడారు అంతర్జాతీయ బాలిక వికాస వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిక అధికారి వారి ఆధ్వర్యంలో శుక్రవారం పూతలపట్టు జిల్లా పరిషత్ఉన్నత పరిషత్ పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చి వారికి అవగాహన కల్పించడం జరిగింది.పూతలపట్టు జడ్పీ హైస్కూల్ ఇంటర్నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే కార్యక్రమంలో పూతలపట్టు 1ఎంఈఓ. వాసుదేవన్ పూతలపట్టు 2ఎంఈఓ మధుసూదన్ రెడ్డి డి.సి.పి.ఓ సుబ్రమణ్యం డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు ఐ సి టి సి సూపర్వైజర్ ఐ భారతి సి హెచ్ ఓ లక్ష్మీనారాయణ ఎంపీ ఎస్సీఓ నరసింహులు హోమియో మెడికల్ ఆఫీసర్ నాన్సీ గ్రేస్ హెల్త్ సూపర్వైజర్ నూర్జహాన్ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాదముని, జి .కృష్ణమూర్తి. రవి. తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుని మృతికి నివాళి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం కందాడు పంచాయతీలోని మరువకాలువకు చెందిన టీడీపీ నాయకుడు లోకేష్ అనారోగ్యంతో శుక్రవారం మరణించాడు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి అక్కడికి చేరుకుని లోకేష్ మృతదేహానికి పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించారు. వారికుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ లోకేష్ పార్టీ కోసం ఎంతో కష్టపడేవారన్నారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండేవాడని తెలిపారు. పార్టీకి ఆయన మృతి తీరిన లోటని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేశినేని సుబ్రహ్మ ణ్యం, మునెయ్య,బుల్లెయ్య, తేజ, సత్యం, మనోజ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట పాత్రికేయులు నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: వ్యవస్థలో లోటుపాట్లను ఎత్తి చూపిస్తున్న పత్రికలపై కేసులను నమోదు చేయడం. వేధింపులకు గురిచేయడం ప్రశ్నించే కలానికి సంకెళ్లు వేయడమేనని ఏపీయూడబ్ల్యూజే చిత్తూరు ప్రెస్ క్లబ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ చిత్తూరు ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లోకనాథన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో వెలుగు చూసిన నకిలీ మద్యం కుంభకోణం పై ఇటీవల సాక్షి దినపత్రికలో వరుస వార్త కథనాలు ప్రచురితమయ్యాయి. ఇందులో ఏవైనా పొరపాట్లు ఉంటే. పాలకులు అధికారులు కానీ ఖండించాల్సింది పోయి పత్రికపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం శోచనీయమన్నారు. ఇలాంటి చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డిఆర్ఓ మోహన్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ చిత్తూరు ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కాళేశ్వర్ రెడ్డి, ఏపీ డబ్ల్యూజే ఆర్గనైజింగ్ సెక్రటరీ కేఎం అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

బాలికగా నాతోనే మార్పు- రండి ముందుకు

విశాలాంధ్ర - కార్వేటినగరం : అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 27 సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కర్వేటినగరం నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు కర్వేటినగరం వారి పరిధిలో నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్ర`మంలో భాగంగా బాలికల హక్కులు , చదువుకోవాల్సిన ఆవశ్య కత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, సమాజంలో ఉండవలసిన తీరు, బాల్యవివాహాలు చేసుకోకుండా వారి భవిష్యత్తు బంగారు బాట కావడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విజయ్ కుమార్ చక్కగా వివరించారు .అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి చక్కగా వారి భావాలు వ్యక్తీక రించిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది. బాల్య వివాహాలు చేసుకోకుండా మరియు చదువు డిగ్రీ వరకు కొనసాగి స్తామని పిల్లలందరూ ప్రతిజ్ఞ చేశారు కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్, మద్రి శేఖర్ హెడ్ మాస్టర్ పోలీస్ డిపార్ట్మెంట్ హంస, రాజేంద్ర , నాగవేణి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజారమణి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు

విశాలాంధ్ర -చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమంలో భాగంగా చిత్తూరులో శుక్రవారం మహాత్మా గాంధీ విగ్రహానికి మున్సిపల్ కార్మికులు వినతి పత్రాన్ని మున్సిపల్ కార్మికులు సమర్పిస్తూ నిరసన తెలిపారు ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు కోట్ల మంది ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా పరిశుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులను సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో నవంబర్ 3వ తేదీ నుండి నిర్వహించనున్నట్టు నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రఘు విజయ గౌరీ కుమారి బాలాజీ రావు మున్సిపల్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, జయశంకర్ ,లోకనాథం,వినాయక, సుబ్రహ్మణ్యం ఈశ్వర్, ప్రవీణ్,సుగుణ, సుకన్య,బుల్లెమ్మ, గోవిందస్వామి, బాబు, వినాయకమ్మ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరముతో భయం వద్దు..

విశాలాంధ్ర- రేణిగుంట: డెంగ్యూ జ్వరంతో భయం వద్దని సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య, హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్ శుక్రవారం తెలియజేశారు. వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మయ్య గుంట, హరిజనవాడ,గుడారాల నందు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి దోమ కాటు తర్వాత మూడు నుండి 14 రోజుల లో ప్రారంభమవుతుంద`న్నారు. డెంగ్యూ వ్యాధి అనేది దోమకాటు ద్వారా వ్యాపించే ఒక వైరల్ జ్వరం అని వివరించారు. వ్యాధి లక్షణాలు తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, దద్దుర్లు, వికారం ఒంటివి ఉంటాయన్నారు. డెంగ్యూ వైరస్ మోసుకెళ్లే ఆడ ఏ డిస్ ఈజిప్ట్ దోమ కుట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుందని గుర్తు చేశారు. ఈ వ్యాధికి నిర్దిష్టమైన చికిత్స లేదన్నారు. కానీ పారాసెట్ మాల్ ఒంటి మందులతో నొప్పిని నివారించవచ్చు అన్నారు. ఇ బు ప్రొ పే న్ వంటి మందులను నివారించాలన్నారు. దాంతోపాటు విశ్రాంతి పుష్కలంగా ద్రావాలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వచ్చి చికిత్స పొందాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవడంతో పాటు వారంలో ఒకరోజు" ఫ్రైడే డ్రై డే"కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో రుబ్బురోలు, సీసాలు, టైర్లు, పూల కుండీలు వద్ద నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకో వాలన్నారు. నిల్వ ఉంటే ఐదు రోజులకు మించి వాటిని తీసేయాలన్నారు. దోమతెరలు వాడడంతో పాటు కాశి వడపోసిన నీళ్లు తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త, ఎం.ఎల్.హెచ్. పి. చెంచులక్ష్మి, ఏ.ఎన్.ఎం. సుప్రియ, ఆశా కార్యకర్తలు మునీశ్వరి, ముని పూర్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో చీపురుపల్లి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామి వారిని విజయనగరం చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి కళా వెంకట్రావు స్వామి దర్శం చుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు ఉన్నారు.

అంతర్జాతీయ బాలికల విద్యా దినోత్సవం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికల విద్య, లింగ వివక్షత, ఆరోగ్యం, పోషకాహారం, ఫోక్సోచట్టం, బాలికల హక్కులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్లు గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు నిర్వహించిన పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ, రెండవ మరియు మూడవ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యా యులు, మండల తాసిల్దార్ శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి మనోహర్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు శెట్టి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అనురాధ, ఐసిపిఎస్ కౌన్సిలర్, స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు, టపాకాయలు వితరణ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ఆచార్య భరద్వాజ సేవా సంస్థ, సూళ్ళూరుపేట వారు తిరుపతి జిల్లా, సూళ్ళూరుపేట మండలం, అట్టకానితిప్ప బేసిక్ ప్రాథమిక పాఠశాల నందు చదువుతున్న 21 మంది విద్యార్థులకు శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలు సందర్భంగా విద్యార్థులకు నూతన వస్త్రాలు, టపాకాయలు మరియు బాలికలకు కొంత అలంకరణ సామగ్రిని సూళ్ళూరుపేట ఎంఈఓ-1 కెఎంఎస్ సునీల, సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.మురళీ కృష్ణ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ. శ్రీకుమార్ రెడ్డి, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ ఏ.కుయిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని రేవతి, ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు ఎం.ఎం. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ రెడ్డప్ప పాల్గొని మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో అబ్బాయిలకు దీటుగా రాణిస్తున్నారు అదేవిధంగా ఇప్పటి నుంచే తాము ఏ రంగంలో రాణిస్తాము అని గుర్తించి వాటిపైన దృష్టి సారించి ప్రత్యేక ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఎదగాలని వారికి తెలియజేశారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, ఎంఈఓ 1 గోపాల్ రెడ్డి, ఎంఈఓ 2 తులసీరామ్, పి ఎస్ఐ మారప్ప, అంగన్వాడి సూపర్వైజర్ కల్పనాలతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు

విశాలాంధ్ర-పలమనేరు: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలమనేరు మహాత్మా గాంధీ పార్క్ లోని మహాత్మాగాంధీకి ఏఐటియుసి మున్సిపల్ కార్మికులు వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు ఎవరు చేయలేని పనిని చేస్తూ అతి తక్కువ జీతంతో పని చేసుకుంటున్నా పారిశుద్ధ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వంనిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే వాళ్లనే కార్మికులు వేరే గత్యంతను లేక గద్యంతరం లేక గత్యంతరం లేక సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చిందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు సంబంధిత అధికారులు ఉద్యోగం చేసుకొని సమస్యను పరిష్కరించి నాయకులతో చర్చించి సమస్యను సామ్రాజ్యం కోరుతుందా సామాన్య పూర్వకంగా చర్చించి ఏడవ తేదీ జరగనున్న సమ్మెను పూర్వంపం చేసి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు తెలుగు పి రఘు బుర్ర మంజునాథ్ బాబు, వి రమేష్ నాయకులు టి.శ్రీనివాసులు, జి.జాన్ ఆనంద, హెచ్. బాబు, సి.మురళి లక్ష్మమ్మ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే థామస్ పై కేస్ నమోదు చేయాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం పోలీస్ స్టేషన్‌లో జిడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ పై కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయలని జిడి నెల్లూరు వైసీపీ ఇంచార్జ్ కృపాలక్ష్మి పిర్యాదు చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల స్థానిక ఎమ్మెల్యేథామస్ దళిత మహిళ అయినా తనను అనుమానకరమైన సభ్య సమాజం తల దించుకునేలా మాట్లాడడం సమంజసం కాదని పేర్కొన్నారు. మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాను ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యంపై నేను, కార్యకర్త లు ర్యాలీ నిర్వహించి ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. తనపై ఎమ్మెల్యే థామస్ అసభ్యకరంగా మాట్లాడడంపై కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ శేఖర్ రాజు సర్పంచ్ ధనంజయ వర్మ, రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు ఐవి చందు రాజు, వైసీపీ నాయకులు దొరస్వామి దామోదరం ధనశేఖర్ యాదవ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు శు క్రవారం శాస్త్రోక్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివార్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాల్లో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు.అనంతరం సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు ధన్వంతరి జయంతి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: నాయీ బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు తిరుపతి పట్టణంలోని గాంధీభవన్ నందు రాష్ట్రంలోని సుమారు వెయ్యి మంది నాయి బ్రాహ్మణులతో నాదస్వరం మరియు డోలు విద్వాంసులతో శోభయాత్ర మరియు కచేరి ఉండను. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, తిరుమల దేవస్థానం చైర్మన్ బి.ఆర్.నాయుడు, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాస మరియు ఇతర నాయకులు పాల్గొంటారు. కావున వరదయ్యపాలెం మండల నాయి బ్రాహ్మణ సోదరులందరూ తమ యొక్క నాదస్వరం, డోలు వాయిద్యాలతో ధన్వంతరి జయంతి కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కోరుకుంటున్నాము.

సుప్రీం కోర్టు జడ్జిపై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర-గూడూరు: సుప్రీంకోర్టు జడ్జిపై దాడి హేయమైన చర్యని దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని గూడూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు జడ్జిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎమ్మార్పీ ఎస్ ఇన్చార్జ్ దేవదాస్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు జడ్జి పై దాడి అమానుషమని గవాయ్ చీఫ్ జస్టిస్ కావడం ఇష్టం లేక కొంతమంది కుట్రపల్లి దాడి చేయించారని దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి సిసింద్రీ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు జడ్జి పై దాడి ని ఖండిస్తున్నామని ఈ దాడి కేవలం జడ్జి మీద కాదని దళితుల మీద జరిగింది గా భావిస్తు న్నామని నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, కిరణ్ కుమార్, నవీన్, సాయి, పెంచలయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే చెరువుకు గండి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో గత నెల రోజుల నుండి భారీగా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసినదే. ఈ క్రమంలో చెరువులన్నీ నిండిపోయి మరవ పోతున్నాయి. గత కొన్ని నెలలు నుండి పత్రికా మాధ్యమాలలో కట్టలు తెగిపోయిన చెరువుల గురించి వార్తా విశ్లేషణలను ప్రచురించడం జరిగినది. వర్షాకాలం దగ్గరవుతున్నా కానీ, హంద్రీనీవా జలాలను చెరువులకు వదులుతున్న విషయం కలెక్టర్ తెలియజేసినప్పటికీ సంబంధిత అధికారులకు మాత్రం చీమకుట్టినట్టు కూడా లేకపోయింది. దీనికి నిలువెత్తు నిదర్శనం బైరెడ్డిపల్లి మండలం కామినేపల్లి చెరువు కట్ట తెగడమేనని మండల ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ కట్టను కట్టే విధానంలో లోపం ఉన్నది, మట్టితో కట్టిన ఈ కట్ట పైపుత మాత్రం సిమెంట్ వేయడం జరిగినది. కట్ట తెగిపోతుందని తెలిసి కూడా అధికారులు నిర్లక్ష్యం వహించారు. దాని పర్యవసానంగా కట్ట తెగిపోవడం జరిగినది. ఇదే క్రమంలో ఇంకా కొన్ని చెరువులు కట్టలు తెగిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు రైతులు తెలియజేస్తున్నారు .నిధుల లేమి వలన నిర్లక్ష్యం వలననోకానీ ఎప్పుడో ఒకసారి నిండే ఈ చెరువుల నీళ్లను పట్టిపెట్టకుంటే రైతులకు బోర్లలో నీళ్లు నిలవవు, నిర్లక్ష్యానికి మూల్యం రైతులు పడే అగచాట్లు రెండు నెలలకు పూర్వం సంబంధిత జిల్లా అధికారులు హంద్రీనీవా జలాలు వస్తాయి కాబట్టి తప్పకుండా సంబంధిత అధికారులు చెరువు కట్టలకు మరమ్మత్తులు చేయాలని తెలియజేసి ఉన్నారు. దీన్ని బేఖాతరు చేయడం వల్లనే ఇటువంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని కొందరు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకుని చెరువు కట్టలను బాగు చేయాలని మండల రైతులు తెలియజేస్తున్నారు.

వినాయక స్వామి సన్నిధిలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలంశ్రీ స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవదాస్, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విజ్ఞానవంతుల సేవలు సమాజాభివృద్ధికి తోడ్పడాలి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: విజ్ఞానవంతుల సేవలు సమాజాభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో పురుషోత్తం స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి విజ్ఞానవంతులైన వారి సేవలు చాలా అవసరమని పదవీ విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమంలో అధికారులు, సహచరులు ఆయన సేవలను కొనియాడుతూ, విద్యా రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తమ విద్యార్థుల ప్రేమ, సహచరుల మద్దతు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా కాపు సంఘం నాయకులు నివాళి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి టౌన్ శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ తెల్లగ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయ 436వ వర్ధంతి సందర్భంగా కాపు నేతలు జనసేన నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సామ్రాజ్యం ఏర్పాటు చేయడమే కాకుండా సుపరిపాలనతో ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అలా అని నేటి వరకు చరిత్రకారులు ఒక స్వర్ణ యుగముగా పేర్కొంటారని తెలిపారు. కాపు సంఘం నేత తోట కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని పెద్దలు, కాపు నాయకులు బీరం రాజేశ్వరరావు, తిరుపాలు, పసుపులేటి విజయ్, కుంచా శీను, వెంబని విజయకుమార్, ప్రసాదు, రవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు తొలగించండి

సీపీఐ నేతల డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు తొలగించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య,. పట్టణ కార్యదర్శి రొద్ద గోపి డిమాండు చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం పురపాలక కమిషనరు భవానీ ప్రసాద్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి యదేచ్ఛగా దుకాణాలును ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాన్ని ఆక్రమించి ఏకంగా స్లాబ్ కూడా వేశారన్నారు. అయినా పురపాలక అధికారులు కానీ.. రెవెన్యూ అధికారులు కానీ... విద్యుత్ అధికారులు కానీ చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. పట్టణ నడిబొడ్డున యథేచ్ఛగా ఆక్రమణలు చేపడుతుంటే ఆయా శాఖ అధికారులు ఎందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆయా శాఖ అధికారులు ఆక్రమణదారుడు పైన చర్యలు తీసుకుని... ప్రభుత్వ స్థలాలను కాపాడాలని అధికారులను వారు డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ యూనియన్ నాయకులు అంజి బాయ్, వెంకటేష్, ఏఐటీయూసీ నాయకులు జనార్ధన్, మురళి పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శుక్రవారం సాయంత్రం సంతపేట పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. బుడమల చెరువును పరిశీలించి కట్టల అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. చెరువు మొరవ నీరు సంతపేట రహదారులపై ప్రవహిస్తుండడంపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు పక్కన కాలువలను తవ్వి నీరు రోడ్డు పైకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరానగర్ లో రోడ్డుపై నీరు నిలవకుండా కల్వర్టర్ ను నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న చుడా పార్కును పరిశీలించారు. విజయలక్ష్మి కాలనీ, దొంగల బావి తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పలుచోట్ల రోడ్లపై నిలిచిన వర్షపు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ఎక్కడికక్కడ నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుడిమాల చెరువు నీరు రోడ్లపై ప్రవహించడం పై ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, స్థానిక నాయకులు మోహన్, ఈశ్వర్, నరేష్, పచ్చప్ప, శశి, అశోక్, సూరి, సురేష్, అరుణ, కుప్పన్, సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన సదస్సులు విజయవంతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎంజీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి శుక్రవారం వరకు చేపట్టిన సీపీఆర్ అవగాహన సదస్సులు విజయవంతం అయినట్లు ఎంజీఎం గ్రూప్‌డైరెక్టర్ డాక్టర్ గూడ్లూరు మయూర్ అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు సీపీఆర్‌పై అవగామన కల్పించారు. గుండెపోటు సమయంలో సీపీఆర్ ఎలా చేయాలని ఎలా ప్రాణం కాపాడాలి అనే దానిపై విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరన్ని చేపడుతామని తెలిపారు. సీపీఆర్ ఆవశ్యకతను గుర్తించి తమకు సహకరించిన ఎంజీఎం, రాయలసీమ, విక్రమ్, వంశీ జూనియర్ కళాశాలలు, ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులు, అ్యధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం మండలంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకుంటున్న ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూకతోటి రాజేష్ మాట్లాడుతూ "వైద్యం హక్కు, అది వ్యాపారం కాదు. వైద్య విద్యను ప్రైవేటీకరించడం ప్రజలపై భారంగా మారుతుంది. వైద్య రంగాన్ని కార్పొరేట్ లాభాల దిశగా తిప్పే ఈ ప్రభుత్వ ప్రయత్నాలను వైఎస్సార్సీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోదు" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్య కాలేజీలు సాధారణ ప్రజలకు ఆశాకిరణాలు. వాటిని ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తుంది" అని అన్నారు. కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి సంతకాల సేకరణను నిర్వహిస్తూ, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సొరకాయలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ దివాకర్‌రెడ్డి, చిత్తూరు ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి టి.రాకేష్ కిరణ్, రాష్ట్ర వాణిజ్య విభాగ సంయుక్త కార్యదర్శి అన్నాదొరై, వైఎస్ ఎంపీపీ శివశంకర్, సర్పంచ్‌లు సాయిరవి, సుబ్రమణ్యంరెడ్డి, నాగూరు, ధర్మలింగం, మురళి, ఎలుమలై ఎంపీటీసీ సభ్యులు పొన్నుస్వామి, రవి, నాయకులు గురుస్వామి, కేజీ రవి, దొరైరాజ్, హేమచంద్రారెడ్డి, ఏలుమలై, సొరకాయలురెడ్డి, శరవణ, పద్మావతి, సాయి, మంజున్యాద్, రామన్, లక్ష్మణ్, అశోక్, యువరాజ్ పాల్గొన్నారు.

24న గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-పలమనేరు: ఈ నెల 24వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12 గం.లకు పలమనేరు తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుందని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు నాయకులు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం పై సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ప్రాముఖ్యమున్న గంగమ్మ ఆలయం యొక్క కమిటీ ఏర్పాటు అధికారికంగా 24న ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం ప్రసాదవితరణ చేపట్టనున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ అయిన శ్రీధర్ మాట్లాడుతూ... తమ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది గంగమ్మ జాతరను ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించామన్నారు. ఆ అమ్మవారి చల్లని చూపుతో నేడు విరివిగా వర్షాలు కురవడంతో పాటు చెరువులన్నీ కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ భక్తులు మరియు ప్రజల మనోభావాలకు అనుగుణంగా తమ కమిటీ పని చేస్తుందని కాబట్టి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బ్రహ్మయ్య, బిఆర్సి కుమార్, మదన్,మాబాషా, చిన్ని, లోకేష్ విజయ శేఖర్, మురళి, అదెప్ప, ఈశ్వర్ ప్రసాద్, రాజేష్, ఆనందతీర్థ రావ్ తదితరులున్నారు.

ఎమ్మెల్యేచే అయ్యప్ప స్వాములకు బిక్ష ప్రారంభం

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణ టీటీడీ కల్యాణ మండప వీధి నందు అయ్యప్ప ధర్మశాస్త భక్త బృందం ఆహ్వానం మేరకు బిక్ష కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అయ్యప్ప స్వాములకు ఆయన భిక్షను వడ్డించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ భక్త బృందం ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు అవ్వరు సత్యనారాయణ మాజీ పట్టణ అధ్యక్షుడు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-చిల్లకూరు: రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాం లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలలను పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకొని పనులను ప్రారంభించి, 6 కళాశాలలను పూర్తి చేసిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలసిన విషయమే అని యంయల్‌సి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ నెలబల్లి-రెట్టపల్లి గ్రామంలో శుక్రవారం మండల కన్వీనర్ యద్దల మధు సూదనరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పేర్కొన్నారు. తదనంతరం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి రావడం మొత్తం 17 కళాశాలలను ప్రైవేటు రంగంలోకి తరలించేందుకు నిర్ణయం తీసుకున్నారని దీనివలన పేదలు ఉచితంగా నాణ్యమైన వైద్యసేవలు పొందలేరని అన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటిసంతకాల ప్రజాఉద్యమానికి ప్రజానేత, మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని దీనిలో భాగంగా నెలబల్లి-రెట్టపల్లి మరియు పారిచెర్లవారిపాళెం గ్రామాలలో యల్ల శ్రీనివాసులురెడ్డి, కట్టా రవీంద్రరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఇస్మాయిల్ నాయకత్వంలో ప్రజలను కలసి కరపత్రాలను అందచేసి అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కి అందచేసేందుకు వినతిపత్రం పై సంతకాలను ప్రజల వద్దనుంచి తీసుకుని సమన్వయకర్త మేరిగ మురళీధర్ కు చేరుస్తామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ ఇసి సభ్యులు వేమారెడ్డి కుమారస్వామిరెడ్డి, ఓడూరు బాలక్రిష్ణారెడ్డి, దువ్వూరు దిలీప్ రెడ్డి, సనత్ రెడ్డి, అశోక్ రెడ్డి మరియు మేధావుల ఫోరం చైర్మన్ నందవరం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలై బయలుదేరిన పూతలపట్టు ఎమ్మెల్యే



విశాలాంధ్ర-పూతలపట్టు: వరసిద్ధి వినాయక స్వామిని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ దర్శించుకున్నారు. వీరు అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం శివాలయం నందు ఇరుముడి కట్టుకుని శబరిమలై బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈ.ఓ పెంచల కిషోర్, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఏఈఓ రవీంద్రబాబు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీ శ్వరస్వామికి శుక్రవారం వైభవంగా నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ఆవరణంలో స్వామి అమ్మవార్లకు ముందుగా పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వేదమంత్రోచ్చరణల నడుమ స్వామి అమ్మవార్ల కల్యాణఘట్టం జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ పాకాల ప్లాటినం వారిచే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ కి చెందిన వైద్యుల ద్వారా నిర్వహించిన పరీక్షల ద్వారా సుమారు 150 మంది టెస్టులు చేయించుకున్నారు. స్త్రీ, పురుషులకు శరీరము లో చిన్న గడ్డలు ఉన్న వారికి పరీక్ష లు నిర్వహించి క్యాన్సర్ ఉన్న వారిని గుర్తించి వ్యాధి నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తులసీరామన్, రీజనల్ చైర్ పర్సన్ రామయ్య, జోన్ చైర్ పర్సన్ నాగూర్ భాష,డిస్టిక్ చైర్ పర్సన్ ఆర్.వి.ప్రసాద్, వైస్ ప్రెసిడెంటు టి.జయ రామ నాయుడు, ఆర్.దొరసామిరా నాయుడు, జి.వి. ప్రసాద్, దామోదర్ నాయుడు, కృష్ణమూర్తి నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి రామరాజు, సిమ్స్ వైద్యులు చైతన్య భాను, పి.ఆర్.ఓ చంద్రమోహన్ ఇతర వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలకు శ్రీ చైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం జయరామరావు వీధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్ లెవెల్ వన్ సెలక్షన్స్ కు 68 విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ సుకన్య ఈ విద్యార్థులను శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా సుకన్య మాట్లాడుతూ... గణితం, భౌతిక, రసాయన శాస్త్రం సబ్జెక్టులను ఇష్టంగా చదువుతూ అందులోని మెలకువలు అర్థం చేసుకుని పోటీ పరీక్షల్లో రాణించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, అకడమిక్ డీన్ రమేష్, సి. బ్యాచ్ ఇన్చార్జి గిరిజ, ఏవో శివ కృష్ణమరాజు అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డివిజన్ అండర్ కబడ్డీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని చారాలజడ్పీ హైస్కూల్ గ్రౌండ్ నందు శుక్రవారం ఎస్ జి ఎఫ్ ఐ పలమనేర్ డివిజన్ అండర్ 14,17, బాల బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలకు 10 మండలాల నుండి 44 టీమ్స్ పాల్గొన్నారు అండర్ 17 బాలికల పోటీల్లో చౌడేపల్లి విన్నర్స్ గాను వీకోట రన్నర్స్ గాను అండర్ 17 బాలురు సదుం విన్నర్స్ గాను చౌడేపల్లి టీం రన్నర్స్ గాను అండర్ 14 బాలికల పలమనేర్ విన్నేర్స్ గాను గంగవరం రన్నర్స్ గాను అండర్ 14 బాలురు పలమనేరు విన్నేర్స్ గాను వీకోట రన్నర్స్ గాను గెలుపొందారు టోర్నమెంటులో ఫలితాల ప్రకారం గెలిచిన వారిని పలమనేర్ డివిజన్ సాయి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.పురం మండలంలో గర్ల్ చైల్డ్ డే వేడుకలు

విశాలాంధ్ర-ఎస్.ఆర్.పురం: మండలంలోని వెలుగు కార్యాలయంలో శుక్రవారం గర్ల్ చైల్డ్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక వెలుగు కార్యాలయం ఆధ్వర్యం లో ఐసిడీఎస్ మరియు ఎంఈఓ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సంసందర్భంగా బాలికల విద్య, భద్రత, మరియు హక్కులపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టారు. బాలికలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో "బాలిక శిక్షణ దేశ అభివృద్ధికి పునాది" అనే నినాదంతో ఈ కార్యక్రమం కొనసాగింది. ప్రధాన బాలికల విద్యా హక్కులు, బాల్య వివాహాల నివారణ చట్టాలు, మహిళా సాధికారత, మరియు సురక్షిత వాతావరణం అవసరంపై ప్రసంగించారు. విద్యతో పాటు సాంస్కృతిక విలువలు, స్వీయ రక్షణ, మరియు ఆత్మవిశ్వాసం పెంపు గురించి కూడా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినుల ఉత్సాహాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో వివిధ ఆటపోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనజ, సిడిపిఓ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఏపీఎం, ఐసిడీఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కెఆర్ ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలో సి.రామాపురంలో తిరుపతి.. పచ్చికాపల్లం ప్రధాన రహదారి వద్ద లిటిల్ ఏంజెల్స్ విద్యాసంస్థల అధినేత రాజ గోపాల్ రెడ్డి, రమాదేవిలు వారి కుమార్తెలు శ్వేత, సుస్మిత లతో కలిసి శుక్రవారం ఉదయం కెఆర్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కెఆర్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్, ఇంజన్ ఆయిల్ను అందిస్తామన్నారు. వినియోగదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే నాణ్యమైన చమురును అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, మునిరామిరెడ్డి, ధనుంజయ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డిలు రాజగోపాల్ రెడ్డి, రమాదేవిలను శాలువలలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థలు అధినేతలు శ్రీకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథం రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, వెంకట రమణ రెడ్డి, వెంకటేశ్వర్లు, రఘు, తిరుపతి డివిజనల్ రీటైల్ సేల్స్ మేనేజర్ జయంత్ కుమార్, సేల్స్ మేనేజర్ ప్రభాకరన్, తిరుపతి డివిజనల్ చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, శేఖర్ రెడ్డి, మేనేజర్ జనార్థన్, ముని కృష్ణారెడ్డి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్ పద్మనాభ రాజుకి సన్మానం

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా పిచ్చా టూరు మండలం బంగాళ గ్రామంలో తిరుపతి పార్ల మెంట్ టీడీపీ ఉపాధ్యక్షు లు కె.సతీష్ నాయుడు మరియు పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్. తిరుమలై రెడ్డి ఆధ్వర్యంలో పల్లికొండేశ్వర స్వామి ఆలయ చైర్మన్ డీ.పద్మనాభ రాజుని టీడీపీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జయచంద్రన్ నాయుడు, బుజ్జి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు జడ్జి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- ఎంఆర్పిఎస్ నేతలు

విశాలాంధ్ర-రామకుప్పం: భారతదేశ అత్యున్నత న్యాయస్థానమన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రామకృష్ణ గవాయి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ వెంకటేష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహసిల్దార్ కౌలేష్ కు వినతిపత్రం అందజేశారు అనంతరం అక్కడి నుండి ర్యాలీ నిర్వహించి జడ్జి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిపైనే దాడి చేయడంతో సామాన్యుల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించుకొవచ్చని ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఎంఎస్పీ నేతలు నాసిర్ బాషా గోవిందప్ప, జయప్ప, రవీంద్ర, రమేష్, విజయ్ కుమార్, రియాజ్, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

భూ మార్పిడి పై నిరసన

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: భూ రికార్డులు ఆన్ లైన్ మార్పులు చోటు చేసుకోవడంపై బాధితుడు పాండురంగయ్య తల్లి అనసూయమ్మ కుటుంబ సభ్యులతో తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఒంటి పై డీజల్ పోసుకోవడంతో సిబ్బంది అడ్డుకున్నారు. బాధితుడు అందించిన సమాచారం శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ ప్రాంతానికి చెందిన పాండురంగయ్య తల్లి అనసూయమ్మ పేరుపై మండలంలోని పల్లమాల గ్రామంలో రెవెన్యూ లేక దాఖలలో సర్వేనెంబర్ 79/3 సుమారు 5 ఎకరాల భూమి తల్లి అనసూయమ్మ పేరిట 2019- 20 సంవత్సరంలో ఆన్ లైన్ ఉందన్నారు. అయితే రెవెన్యూ అధికారులు పల్లమాల గ్రామానికి చెందిన లో బి రవీంద్రబాబు ఆన్ లైన్ మార్పు చేశారు. విషయం తెలుసుకున్న అనసూయమ్మ కుమారుడు పాండురంగయ్య మార్పు చేసుకున్నారని తెలుసుకోవడంతో. దీంతో గోవిందమ్మ కుమారుడు బి.రవీంద్రబాబు భూమికి సంబంధించిన రికార్డులతో హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. రవీంద్రబాబు సాగు అనుభవం పత్రాలను హైకోర్టు సమర్పించగా రవీంద్ర బాబుకు అనుకూలంగా కోర్టు ఆదేశాలు రావడంతో తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు ఆన్ లైన్ వారి పేరుపై నమోదు చేసినట్లు తెలిపారు.పాండురంగయ్య అధికారులను ఎలా మార్పు చేస్తారని నిలదీస్తూ డీసెల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నంకి పాల్పడ్డాడు. కార్యాలయంలో ఉన్న సిబ్బంది కాపాడారు. తహసిల్దార్ శ్రీదేవిని వివరణ కోరగా ఆమె సందర్భంగా మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం జిల్లా ఈ రెవిన్యూ యంత్రాంగ ఆదేశాల మేరకు ఆన్ లైన్ మార్పులు చోటు చేసుకున్నయని తెలిపారు.

బోయకొండలో రాహుకాల అభిషేక పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు ప్రతి శుక్రవారం రాహుకాల అభిషేక పూజలు నిర్వహించుట ఆనవాయితుగా వస్తున్నది. శుక్రవారం ప్రత్యేక పూజలకు దంపతులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. పూజలో పాల్గొన్న భక్తులకు ఆలయ ఈవో ఏకాంబరం ఆదేశాల మేరకు తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ప్రతి శుక్రవారం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు వారపు సంత ప్రారంభం

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలోని కమ్మపల్లి గ్రామంలో శనివారం వారపు సంతను ప్రారంభిం చనున్నట్లు తెదేపా చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ కమ్మపల్లిలో రైతులు, గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించి అందరి అభిప్రాయాలు మేరకు ప్రతి శనివారం సంతను నిర్వహించడానికి రైతులు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సతీష్, ఝాన్సీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రమ్య, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నీలకంఠ చౌదరి, నాయకులు మధుసూదన్, మునిరత్నం నాయుడు, భక్తవత్సలంనాయుడు, ప్రకాష్, ఆరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

˘ఘనంగా కలవగుంట త్రిషికారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి కుమార్తె కలవగుంట త్రిషికారెడ్డి రెండవ జన్మదిన వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. చిన్నారి త్రిషికారెడ్డికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. త్రిషికారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు కోరుకున్నారు. కాగా కలవగుంట త్రిషికారెడ్డి జన్మదినం పురస్కరించుకుని కలవగుంట భరత్ రెడ్డి మిత్ర బృందం, కలవగుంట భరత్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో గల అంబలిస్వామి ఆశ్రమంలో వందలాది మంది పేదలకు అన్నదానం చేశారు. అదేవిధంగా త్రిషికారెడ్డికి అంబలి స్వామి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ప్రజా అభివృద్ధి పనులకు..

ప్రాధాన్యతనిచ్చి పూర్తిచేస్తున్నాం

- ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య

విశాలాంధ్ర- తిరుపతి: ప్రతి డివిజన్ లోనూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక 35 వ వార్డు భవాని నగర్ లో సుమారు 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ కాలువలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య లు ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రాష్ట్ర బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ లు పాల్గొన్నారు. . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పలు డివిజన్ లలో ఇప్పటికె రోడ్లు వేయడం జరిగిందని, మళ్ళీ 50 లక్షల రూపాయలు వెచ్చించి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ కాలువలు భవానీ నగర లో నిర్మించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా 50 కోట్ల నిధులతో నగరంలోని పలు డివిజన్ లలో అభివృద్ధి పనులను వేగంగా చేస్తున్నామని ఆయన తెలిపారు. రోడ్లు, మురుగునీటి కాలువల పూర్తి,విద్యుత్ దీపాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు . కాగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. 15 వ ఫైనాన్స్ కమిషన్ నుంచి 30కోట్ల తో చేపట్టిన పనులు త్వరలోనే పూర్తి కానున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి సూచనల మేరకు నగరంలో ప్రజలకు అవసరమైన రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ నిధులు రాగానే ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. టిటిడి పరిపాలన భవనం పక్కన ఉన్న మాస్టర్ ప్లాన్ రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందిగా మారినట్లు ఫిర్యాదులు వచ్చినట్లు ఆమె చెప్పారు. వాహన యజమానులు వారంతట వారే వాహనాలను తీసేయాలని లేకుంటే పోలీసులు చర్యలు తీసుకుంటారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఇంజినీర్ గోమతి, డి. ఈ. ప్రసాద్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు అధికారులు కృషిచేయాలి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ అన్నారు. పరిశ్రమల శాఖ అధికారులు నూతన పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేయడంతోపాటు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మే 2025 నుండి ఇప్పటివరకు సింగిల్ డెస్క్ విధానంలో 2378 పరిశ్రమలకు దరఖాస్తులు వచ్చి, 2314 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామని, మరో 58 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కమిటీ సమావేశంలో 33 పరిశ్రమలకు రూ. 5.49 కోట్లు విలువైన ప్రోత్సాహకాలు మంజూరు చేయడానికి ఆమోదం లభించిందని కలెక్టర్ వెల్లడించారు. వీటిలో పెట్టుబడి సబ్సిడీ 12, విద్యుత్ సబ్సిడీ 8, వడ్డీ రాయితీ 10, సేల్స్ టాక్స్ రాయితీ 3 యూనిట్లకు వర్తిస్తాయని తెలిపారు. అలాగే క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద తిరుపతి ప్రింటింగ్ క్లస్టర్, శ్రీకాళహస్తి కలంకారీ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, తిరుపతి ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్ ఏర్పాటుపై సమీక్ష జరిపినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, తిరుపతి ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్ ప్రతిపాదనలు రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది, కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు వివరించారు. జిల్లాలో ఏపీఐఐసీ ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశల్లో ఉన్నాయని, ఇంకా ప్రారంభించని యూనిట్లు త్వరితంగా కార్యకలాపాలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల అనుమతులకు సంబంధించిన పెండింగ్ అంశాలు ఉన్న శాఖలు వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం చంద్రశేఖర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, రవాణా శాఖ అధికారి మురళీ మోహన్, ఎల్డిఎం రవి కుమార్, ఇతర జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ఎస్సీ,ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలి

- డివిఎంసి సమావేశంలో చిత్తూరు ఎంపి

విశాలాంధ్ర –చిత్తూరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన డివిఎంసి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు ఎంపీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాల న్నారు. జిల్లాలో స్మశాన వాటికలు అభివృద్ధి కోసం ఎంపీ లాడ్స్ కింద పది లక్షలు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఎస్సీ ఎస్టీ కాలనీలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ డివిఎంసి సభ్యులు జిల్లాలోని సంక్షేమ హాస్టల్ పరిశీలపరిశీలించి అక్కడ సౌకర్యాలపై నివేదిక అందజేయాలన్నారు. కాణిపాకం లో శానిటేషన్ సిబ్బంది సమస్యలపై విచారించి నివేదిక ఇవ్వాలని చిత్తూర్ ఆర్డీవోను ఆదేశించినట్టు తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన రుణాలపై త్వరలోనే అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. గిరిజనులకు అందరికీ ఆధార్ కార్డులు అందే విధంగా క్యాంపులు నిర్వహిస్తామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీలకు సంబంధించి 28 కేసుల్లో 42 మంది బాధితులకు 37.50 లక్షలు తెలిపారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేయడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ, డీఆర్వో మోహన్ కుమార్ సాంఘిక సంక్షేమ శాఖ డిడి విక్రమ్ కుమార్ రెడ్డి పలువురు జిల్లా అధికారులు డివిఎంసి సభ్యులు పాల్గొన్నారు.

ట్రామా అవగాహనతో ప్రాణాలను రక్షిద్దాం

వరల్డ్ ట్రామా డేలో అపోలో వర్సిటీ వీసీ డా. హెచ్ వినోద్ భట్

విశాలాంధ్ర- చిత్తూరు : అపోలో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌లోని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నాలజీ విభాగం శుక్రవారం వరల్డ్ ట్రామా డే ఘనంగా నిర్వహించింది. “ఎంపవర్, ఎడ్యుకేట్, ఎరాడికేట్ ట్రామా” అనే థీమ్‌లో, ట్రామా పరిస్థితుల్లో తక్షణ స్పందన, గాయాల నిర్వహణ, ప్రాణరక్షణ చర్యల ప్రాముఖ్యతపై విద్యార్థులు, నిపుణులు అవగాహన పెంపొందించారు.కార్యక్రమాన్ని వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ “ట్రామా ప్రపంచవ్యాప్తంగా ప్రతి క్షణం ప్రాణాలకు ముప్పుగా ఉంది. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు దీనికి కారణం. భారతదేశం రోడ్డు ప్రమాదాల మరియు మరణాల సంఖ్యలో ప్రపంచంలో ముందు స్థానంలో ఉంది. గత పది సంవత్సరాలుగా ఈ స్థితి కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదాల సమయంలో శిక్షణ పొందిన అత్యవసర వైద్య సాంకేతిక నిపుణులు సమయానికి స్పందించడం వలన అనేక ప్రాణాలు రక్షించబడుతున్నాయి. సమాజంలో ట్రామా అవగాహన పెంపొందించడం, యువతలో తక్షణ స్పందన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అత్యవసరం” అని పేర్కొన్నారు.ప్రత్యేక ఆహ్వానితుడిగా చెన్నై అపోలో ఆసుపత్రుల అత్యవసర వైద్య నిపుణుడు డాక్టర్ గణేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రమాద సమయంలో తొలి స్పందన, గాయాల నిర్వహణ, ప్రాణరక్షణ చర్యల ప్రాముఖ్యతను

వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన షార్ట్ ఫిల్మ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫిల్మ్‌లో రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన, గాయాల నిర్వహణ, ప్రాణరక్షణ చర్యలు ఎలా అవసరమో వాస్తవ దృశ్యాలతో చూపించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, డీన్లు ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, డాక్టర్ రామయ్య ఇటుమల్ల, డాక్టర్ జగదీషన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సేతురామ సుబ్బయ్య, విభాగాధిపతి డాక్టర్ సుచరిత పి, కో-ఆర్డినేటర్లు అన్వేషా పాల్, సుబశ్రీ కె, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీవారికి కొప్పెర హుండి విరాళం

- తిరుమలలో కొప్పెర అంటే ఏమిటి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారికి శుక్రవారం కొప్పెర హుండీ విరాళంగా అందింది. తిరుపతి సమీపంలోని కొప్పెరవాండ్లపల్లెకు చెందిన కొప్పెర సాయిసురేష్ ఈ మేరకు హుండీని ఆలయంలో పోటు పేష్కార్ మునిరత్నంకు అందించారు.రాగి, ఇత్తడితో కలిపి తయారుచేసిన ఈ హుండీ బరువు 70 కిలోలు ఉంటుందని, దీని విలువ రూ.2.50 లక్షలని దాత తెలిపారు. తాము 1821 సంవత్సరం నుండి వంశపారం పర్యంగా స్వామివారికి కొప్పెర హుండీలు సమర్పిస్తున్నామని వెల్లడించారు.(తిరుమలలో కొప్పెర అంటే ఏమిటి)కొప్పెర అంటే మూతి వెడల్పుగా ఉండే లోహపాత్ర అని అర్థం. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ గబగబా నిండిపోతూ ఉంటుంది కాబట్టి పెద్ద గంగాళంలా ఉండే పాత్రను హుండీగా తెల్లనిగుడ్డ అడుగు భాగంలో ఉంచుతారు. ఆ హుండీ పాత్రను కొప్పెర అంటారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ కొప్పెరలను హుండీలుగా వాడతారు. హుండీ నిండిందని తెలుస్తూనే అక్కడే ఉన్న సిబ్బంది మరొక హుండీని ఏర్పాటు చేస్తారు. కొంతమంది వంశపారంపర్యంగా ఈ హుండీల దగ్గర పనిచేయడం, హుండీలు నిండిన వెంటనే వాటిని అలాగే కర్రల సహాయంతో మోసుకొని తిరుపతిలోని హాథీరాంజీ మఠానికి తీసుకురావడం జరిగేది. పూర్వం తిరుమల ఆలయ నిర్వాహకులైన మహంతులు ఈ మఠంలో హుండీలోని డబ్బును లెక్కించేవారు. అలా హుండీల దగ్గర పనిచేసే వాళ్ళని కొప్పెరవాళ్ళని, వాళ్ళు నివసించే పల్లెకు "కొప్పెరవాండ్ల పల్లి" అనే పేరు వచ్చిందంటారు. శ్రీనివాసా మంగాపురం వెళ్ళేదారిలో కొప్పెరవాండ్ల పల్లి ఉంది.హుండీలో భక్తులు వేసిన డబ్బును, నగలను వేరు చేసి లెక్కించే దేవస్థానం ఖజానాకు పంపించే తంతును "పరకామణి" అంటారు.ఇది రెండు విడతలుగా జరుగుతుంది. రాత్రి హుండీని దేవస్థాన ఉద్యోగులు ఉదయం లెక్కిస్తారు. ఉదయం విప్పిన హుండీని మధ్యాహ్నం లెక్కిస్తారు. రాత్రి నిద్రించిన హుండీని "తోకముల్లె" అని అంటారు. కొప్పెరలో మనదబ్బే కాదు విదేశీ కరెన్సీ, నాణేలు కూడా భక్తులు వేస్తుంటారు. హుండీ ద్వారా వచ్చే పట్టువస్త్రాలను దేవస్థానం వారు తమ పరిధిలోని ఆలయాలలో కావలసిన సేవలకు, పండుగలకు ఉపయోగించుకుంటారు. అలా ఉపయోగించలేక పోయిన పట్టు వస్త్రాలను, నగలను, బంగారు వస్తువులను, వజ్రాలు పొదిగిన ఆభరణాలను, వెండి వస్తువులను వేలం వేస్తారు లేకపోతే విలువైన, నాణ్యమైన వాటిని శ్రీవారి ఖజానాలో భద్రపరుస్తారు.